క్లుప్తంగా

చిన్నారులకు టీకాలు



టీకాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిమర్రి: తాడిమర్రి, పిన్నదరి, నార్శింపల్లి, ఎం.అగ్రహారం, కునుకుంట్ల, చిల్లవారిపల్లి, దాడితోట, చిన్నచిగుళ్లరేవు తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం వైద్య సిబ్బంది చిన్నారులకు డీపీటీ, పెంటా, హెపటైటీస్ బీ టీకాలను వేశారు. అలాగే గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

రోగులకు బ్రెడ్లు పంపిణీ



రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ ఇందుకూరి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నారాయణరెడ్డితో కలిసి వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రాయుడు, కిరణ్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీదేవి, జయమ్మ, సూర్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రామాంజినేయులు



రామాంజనేయులు

కొత్తచెరువు: డివిజనల్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రామాంజినేయులును అధికారులు ఎంపిక చేశారు.ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని రామాంజినేయులు తెలిపారు.

నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

అమడగూరు: ఓడీచెరువు రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓడీచెరువు, నల్లమాడ, అమడగూరు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'ఎందుకు రాష్ట్రానికి జగనే కావాలి' అనే అంశంపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఉపాధ్యాయురాలి దాతృత్వం



విద్యార్థులతో ఉపాధ్యాయురాలు క్రిష్టవేణి

కదిరి అర్బన్: బూరుగుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు క్రిష్టవేణి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం 45 మంది విద్యార్థులకు విద్యా సామగ్రితోపాటు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఆమె 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ నెలకు రెండు సార్లు కీమో థెరపీ చేయించుకుంటూ విద్యార్థులకు తన సేవలను అందిస్తున్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

ధర్మవరం అర్బన్: జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర శనివారం సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ఐస్‌క్రీం పార్లర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తనిఖీలు చేపట్టారు. కొన్ని చోట్ల అపరిశుభ్రత ఉందని గుర్తించారు. పలు చోట్ల శాంపుల్స్ సేకరించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపుతున్నట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి



దోమల నివారణకు మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: మండల పరిధిలోని సానేవారిపల్లి, బసిరెడ్డిపల్లి గ్రామాలలో శనివారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేపట్టారు. డాక్టర్ నాగేంద్ర నాయక్ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమతెరలు వినియోగించాలని, రాత్రిళ్లు వేపాకు పొగ వేసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు శ్రీదేవి, వెంకటరమణ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ దేవులా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దారులన్నీ ఆరోగ్య శిబిరాల వైపే



తలుపుల: వైద్యసేవలపై సూచనలిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



గాండ్లపెంట: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన ప్రజలు

ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. శనివారం ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో నిర్వహించిన శిబిరాలకు రోగులు పోటెత్తారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

తలుపుల: ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని ఓదులపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. రోగులకు సలహాలు అందించి, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఫయాజ్‌అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, సీనియర్ నాయకులు సుధీర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆదిశంకర, శీనానాయక్ పాల్గొన్నారు.

గాండ్లపెంట: కురుమామిడి పంచాయతీ రెక్కమాను గ్రామసచివాలయంలో స్పెషలిస్టులు డాక్టర్ శ్రీనివాసులు,ఎండీ, డాక్టర్ అనూరాధ, పీహెచ్‌సీ వైద్యులు బాబాఫక్రుద్దీన్, డాక్టర్.మహేశ్వరమారుతి 387 మందికి వైద్య సేవలు అందించారు. 12 మందికి ఉన్నత చికిత్స కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామానాయక్, మండల ప్రత్యేకాధికారి మోహన్‌రామ్, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, సర్పంచ్ సుధాక పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల పరిధిలోని సచివాలయం-2 పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 460 మందికి వైద్యాధికారులు అయినుద్దీన్, నాగార్జునరెడ్డి వైద్య సేవలు అందించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హైదర్‌వలి, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, సీహెచ్‌ఓ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: మండల పరిధిలోని మల్లిరెడ్డి పల్లి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు వెంకట రమణ,రమేష్ నాయక్ రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు.

344 మందికి వైద్య పరీక్షలు

కనగానపల్లి: మండలంలోని భానుకోటలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 344 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. బీపీ, షుగర్ పరీక్షలతోపాటు కంటి పరీక్షలు చేసి మందులు ం పిపణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ ఈఓఆర్డీ అనిల్‌కుమార్, ఎంపీహెఈఓ మనోహర్, హెల్త్‌సూపర్‌వైజర్ శ్రీనివాసులు, స్థానిక సర్పంచులు బాలరాజు, నారాయణరెడ్డి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల పరిధిలోని నాగిరెడ్డి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 328 మందికి డాక్టర్ జ్యోతి వైద్య సేవలు అందించారు. మండల ప్రత్యేక అధికారి శివరంగ ప్రసాద్ ఎంపీడీఓ బారస్‌సాబ్, డిప్యూటీ తహసీల్దార్ స్వాతి పాల్గొన్నారు.



గాండ్లపెంట: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూరాధ



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం



నల్లచెరువు: రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అయినుద్దీన్



కొత్తచెరువు: వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు



తనకల్లు: పిల్లలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు



భానుకోటలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు

- సచివాలయాలు, హెల్త్‌క్లినిక్‌లు, ఆర్‌బీకే భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



నల్లసింగయ్యగారిపల్లి వద్ద ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



నల్లమాడలో రైతు ఉత్పత్తిదారుల సంఘం భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరణ

నల్లమాడ: ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు చేర్చడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. యర్రవంకపల్లి, గోపేపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలు, యర్రవంకపల్లి, వేళ్లమద్ది, పాతబత్తలపల్లి, నల్లమాడ 1,2,3 రైతు భరోసా కేంద్రాలను, యర్రవంకపల్లి, వేళ్లమద్ది, పాతబత్తలపల్లి గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను శనివారం ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. నల్లమాడ, యర్రవంకపల్లి గ్రామాల్లో డీఆర్‌డీఏ, ఉద్యానవన శాఖలు సంయుక్తంగా నిర్మించతలపెట్టిన రైతు ఉత్పత్తిదారుల సంఘం భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతో సాకారం:

ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు అందుతున్నాయన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా ప్రజలకు 14 రకాల వైద్య సేవలతో పాటు 172 రకాల మందులు ఉచితంగా అందజేయడం విశేషమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, జెడ్పీటీసీ ఎస్.రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, ఓడీచెరువు మండల పరిశీలకులు పీవీ భాస్కర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సభ్యులు కే.రవిచంద్రారెడ్డి, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, సర్పంచ్‌లు మాసే రెడ్డెమ్మ, చింతా రోహిణి, బొజ్జేనాయక్, ఎంపీటీసీలు గోవిందమ్మ, జయమ్మ, శివారెడ్డి, ఎంపీడీఓ కొండన్న, తహసీల్దార్ దేవేంద్రనాయక్, వెలుగు డీపీఎం రాంమోహన్, పంచాయితీరాజ్ ఇంజనీర్ గురురాజు గుప్త, ఏపీఎం జయంతి, ఉద్యానవన అధికారి నవీన్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి

ధర్మవరం అర్బన్: విద్యార్థులు ఆటపాటలు, విద్యను పక్కన పెట్టి సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్నారని, ఇది భవిష్యత్‌లో దుష్పరిణామాలకు దారితీస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, జేవీవీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బషీర్, వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇడపబత్తిని ప్రసాద్ అధ్యక్షతన శనివారం చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు పెరిగిపోవడంతోపాటు, అతిగా సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వినియోగంతో విద్యార్థుల్లో సృజనాత్మకత తగ్గిపోతోందన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులతో స్నేహాలు పెట్టుకోరాదన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపల్ లక్ష్మీ కాంత్‌రెడ్డి, జేవీవీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, ఎస్‌హెచ్‌ఆర్‌సీ లీగల్‌సెల్ అడ్వయిజర్ సుమలత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం

జగనన్న జనరంజక పాలనను వివరించండి

- చంద్రబాబు అవినీతిని బట్టబయలు చేయండి
- వై ఏపీ నీడ్స్ జగన్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ప్రశాంతి నిలయం: రాష్ట్రం అభివృద్ధికి నాలుగున్నర సంవత్సరాల్లో సీఎం జగన్ తీసుకున్న చర్యలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వై ఏపీ నీడ్స్ జగన్ అంశంపై ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం సన్నాహక సమావేశం జరిగింది. పుట్టపర్తి అర్బన్, రూరల్, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈనెల 11నుంచి నవంబర్11 వరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించాలన్నారు. కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలను, వందశాతం అమలు చేసిన హామీలను వివరించాలన్నారు. టీడీపీ నాయకుల అవినీతి, అక్రమాలు, కుంభకోణాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబుకు అధికారం అప్పగిస్తే రాష్ట్రానికి జరిగే నష్టాన్ని వివరించాలన్నారు. చంద్రబాబు నాయుడు సాగించిన అవినీతి, ప్రజల సొమ్ము దోచుకున్న విధానాన్ని ఊరూ వాడా తెలియజేయాలన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబు పాలనలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు పూర్తిగా అర్థమయ్యేలా ప్రచారం నిర్వహించాలన్నారు. జగనన్న ఆశీర్వాదాలతో శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు, నియోజకవర్గంలో జాతీయరహదారుల ఏర్పాటు, రూ.864 కోట్లతో 193 చెరువులకు కృష్ణాజలాలతో నింపే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీ హయాంలో పల్లె రఘునాథరెడ్డి ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని గుర్తు చేయాలన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 9వ వార్డులో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు, హౌసింగ్ బిల్లులు, రహదారి మరమ్మతులు, కాలువల్లో పూడిక తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో మురుగు కాలువలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలులో భాగంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, పెనుజూరు నాగరాజు, బ్రహ్మయ్య, గజ్జల శివ, కోఆప్షన్ సభ్యులు భూశెట్టి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ బాలాజీ, విద్యుత్‌శాఖ ఏఈ నాగభూషణ, నాయకులు రాయపాటి రామకృష్ణ, చింతా భాస్కర్‌రెడ్డి, పరంధామరెడ్డి, చందు, కత్తె పెద్దన్న, ఐనయతుల్లా పాల్గొన్నారు.

ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండండి

బత్తలపల్లి: కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవనం సాగించాలని ఎస్‌ఐ పీ.శ్రీనివాసులు సూచించారు. శనివారం ఆయన అప్పరాచెరువులో పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. అనవసరమైన విషయాల్లో తలదూర్చవద్దని, గొడవలకు, పేకాట, మట్కా, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. పిల్లలను విద్యావంతులను చేయాలన్నారు. మద్యం సేవించి గ్రామాలలో అశాంతికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఏవైనా సమస్యలుంటే నేరుగా స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలన్నారు. కాగా అంతకు ముందు ఎస్‌ఐ పీ.శ్రీనివాసులును మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

గాండ్లపెంట: కటారుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన గజ్జలప్పగారిపల్లిని ఎస్‌ఐ వెంకటనారాయణ శనివారం రాత్రి సందర్శించారు. ఎలాంటి వివాదాలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలని, కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు.



బత్తలపల్లి: అప్పరాచెరువు గ్రామమస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీనివాసులు



గజ్జలప్పగారిపల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకటనారాయణ

ఓపెన్ స్కూల్‌ను వినియోగించుకోండి

ధర్మవరం అర్బన్: చదువు మానేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదివేలా చైతన్యం తేవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచించారు. శనివారం ఆయన తన నివాసంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ బ్యానర్లను విడుదల చేశారు. డీఈఓ కార్యాలయ ఏడీ లాజర్, ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు చాంద్‌బాషా మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువు మానేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్ చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.



బ్యానర్లు, పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కదిరి టౌన్: ఏటా రూ.10వేలు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలిచిన సీఎం వైఎస్ జగనన్నకు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు శనివారం కుటాగుళ్లలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

సంక్షిప్త సమాచారం

బీసీ గర్జన మహాసభ పోస్టర్ల విడుదల

కదిరి టౌన్: వైఎస్సార్ జిల్లా కేంద్రం కడపలో ఈనెల 19వ తేదిన జరిగే బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం చేనేత యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వీరభాస్కర్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. నరసింహులు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల అందజేత



దుస్తులు అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నంలో ఉన్న సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సిద్ధరాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు, అనంతపురం రాఘవేంద్ర ఫార్మసీ కళాశాల యజమాని రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయుడు చెన్నకృష్ణారెడ్డి శనివారం దుస్తులు పంపిణీ చేశారు. సత్యసాయి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

మొబైల్ సెంటర్ల నిర్వాహకులకు నోటీసులు

ధర్మవరం: పట్టణంలోని 250 మొబైల్ సెంటర్ల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించిన జగనన్న ట్యాబ్‌లలో సాఫ్ట్‌వేర్, బైజూస్ యాప్‌లను తొలగించి వేరే సాఫ్ట్‌వేర్‌ను కొంతమంది మొబైల్ సెంటర్ల నిర్వాహకులు మార్పుతున్నట్లు సమాచారం ఉందన్నారు. విద్యార్థులు ఏ మొబైల్ సెంటర్‌కు వచ్చినా ట్యాబ్‌లలో సాఫ్ట్‌వేర్ మార్చరాదన్నారు. సాఫ్ట్‌వేర్ మార్చినా, యాప్‌లు, గేమ్స్ ఎక్కించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యార్థులు చదువు కోసం మాత్రమే ట్యాబ్‌లు ఉపయోగించాలని సూచించారు.

బీజేపీ ఉపాధ్యక్షుడిగా అంజనేయులు

కదిరి టౌన్: శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా డీఎల్ అంజనేయులు రెండో పర్యాయం నియమితులయ్యారు.

రాష్ట్రానికి న్యాయం జరగాలి

ధర్మవరం అర్బన్: కృష్ణానది జలాల పునః పంపిణీలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, దీనిని కేంద్రం సరిచేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ రమణ కోరారు. ఈమేరకు ఆర్డీఓ కార్యాలయంలో కార్యాలయ అధికారి హంపయ్యకు శనివారం వినతిపత్రం అందించారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ లింగన్న

నల్లచెరువు: పెద్దయల్లంపల్లి వద్ద జాతీయ రహదారిపై ఎస్‌ఐ లింగన్న శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తమ వద్దనే ఉంచుకోవాలని సూచించారు. పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని సూచించారు.